# చేనేత ఉత్పత్తులపై క్యూఆర్ కోడ్ తో కూడిన వీవర్ కార్డు

- అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా చేనేత వస్త్రాలు
- చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- ప్రజల్లో కూడా చేనేత వాడకంపై మమకారం పెరుగుతుంది
- నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందజేత
- నేతన్న కుటుంబానికి నెలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- ఎస్. సవిత, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ ల మంత్రి

దేశంలో అన్ని ప్రాంతాల నుంచి విభిన్న రకాల చేనేత వస్త్రాలను నగర ప్రజలకు అందుబాటులో ఉండేలా చేనేత మరియు హస్తకళల ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ ల మంత్రి ఎస్. సవిత తెలిపారు. నగరంలో శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన "గాంధీ బునకర్ మేళా" (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025) ను గురువారం మంత్రి ఎస్. సవిత, ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. నేతన్నల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేతన్నలను ఆదుకునేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి నెలా చేనేత, హస్తకళల అభివృద్ధికి ఎగ్జిబిషన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తయారీదారులే ప్రత్యక్షంగా చేనేత ఉత్పత్తులను అమ్ముకునే విధంగా ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు తక్కువ ధరలకే చేనేత వస్త్రాలు అమ్ముకునే విధంగా ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు తక్కువ ధరలకే చేనేత వస్త్రాలు లభిస్తాయన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టీ రామారావు దగ్గర నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు చేనేతకు ఆదరణ కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నేతన్నలకు నెలకు రూ. 4,000 పెన్షన్ ను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందించటంతోపాటు లేటెస్ట్ డిజైన్స్ కు సంబంధించి



శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. ఆప్కో ద్వారా పలు డిజైన్స్ ను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజల్లో కూడా చేనేత వస్త్రాలు ధరించేలా అవగాహనకు వస్తున్నారన్నారు. నేతన్నలను ఆదరించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రతి వారం చేనేతను ధరిస్తున్నారన్నారు. దీనివల్ల చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగి, నేతన్నల్లో ధైర్యంతోపాటు ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. ప్రతి నేతన్న కుటుంబానికి నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకూ విద్యుత్తును ఉచితంగా అందిస్తున్నామన్నారు. చేనేత ఉత్పత్తులపై నేతన్నలకు వీవర్ కార్డులు అందిస్తున్నామని, దీనివల్ల చేనేత ఉత్పత్తుల తయారీ తెలుసుకోవచ్చన్నారు. యువత, మహిళలు, చిన్న పిల్లలను ఆకట్టుకునేలా అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత దుస్తులను ఆన్ లైన్ లో ఉంచటంతోపాటు, డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్ ద్వారా అమ్మకాలు చేస్తున్నామన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తాం : యార్లగడ్డ



గన్నవరం : ఎల్లో సింగం)

గన్నవరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడు శివారు మంగళాపురం గ్రామంలో గురువారం సాయంత్రం 52 మంది ఎస్టీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పందుల పెంపకంతో జీవనోపాధి పొందుతున్న 52 మంది పందుల పెంపకందార్లను వారు పెంచుతున్న జీవాలతో సహా అంటు వ్యాధులు నివారణ పేరుతో 2000 సంవత్సరం పాతపాడు శివారు మంగళాపురం గ్రామానికి తరలించారు. గత ప్రభుత్వంలో వీరికి స్థలాలు కేటాయించినప్పటికీ పట్టాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తుండటంతో సమస్య ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి రావటంత వెంటనే స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి ఇళ్ల పట్టాలు మంజూరు చేయించారు. ఈ మేరకు గ్రామంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందచేసిన అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ ప్రస్తుతం వీరు ఉంటున్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించామని ఇందులో భాగంగా నూతన విద్యుత్ లైన్ల నిర్మాణం కోసం రూ 70 లక్షలు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఇతరత్రా సమస్యలను సత్వరమే పరిష్కారించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో 15 వేలమందికి ఇళ్ల పట్టాలు ఇస్తామన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గన్నవరం నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తుండగా గన్నవరంలో ఇప్పటికే రెండు పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయటాన్ని ఉదహరించారు. గన్నవరం నియోజకవర్గం లోని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తాను చేస్తున్న ప్రయత్నానికి నియోజకవర్గ ప్రజలతోపాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారం ఉందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండాగా ముందుకు సాగుతున్నామని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టి కి తీసుకురావాలని యార్లగడ్డ సూచించారు. రూ. 28 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లు, సీసీ డ్రైన్ లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, తహసీల్దార్ సుగుణ, టీడీపీ నాయకులు గుజ్జర్లపూడి బాబురావు, కొండేటి వెంకటరత్నం, దూళిపాల దేవేందర్, కోటిరెడ్డి, కలతోటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ అందుబాటులో ఎరువులు..రైతులు ఆందోళన

### చెందాల్సిన అవసరం లేదు : ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ,ఎల్లో సింగం)

రైతులు యూరియ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. జిల్లాలో రైతుల అవసరాల మేరకు పుష్కలంగా యూరియ అందుబాటులో వుంది. రాష్ట్రానికి ఎరువులు విస్తారంగా దిగుమతి అయ్యాయి. కేంద్రం 53 వేల టన్నులను విడుదల చేసింది. ప్రతి రైతుకూ ఎరువులు సరఫరా అయ్యేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రైతులకు



ఎరువులు అందిస్తోందని.. యూరియాపై వస్తున్న అపోహలు నమ్మవద్దని, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయటంతో రైతులకు ఖరీఫ్ పంటల కోసం పెట్టుబడి సమస్య లేకుండా పోయిందన్నారు. రైతుల ఆనందం వైసీపీ నాయకులు చూడలేకలేని సమస్యను ఉన్నట్టు చూపిస్తూ రైతులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.రైతులు ఎరువుల కొరత గురించి ఆందోళన చెందకుండా పంటల సాగు సాఫీగా సాగేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## డైవర్షన్ పాలిటిక్స్ వైసీపీ మానుకోవాలి

### డిసిసిబి చైర్మన్ నాగార్జున..




విజయనగరం,ఎల్లో సింగం)

రాష్ట్రంలో ఇప్పటికే ప్రజల ఆగ్రహానికి గురై కనీస ప్రతిపక్ష హెూదా కూడా లేని వైసిపి నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. గురువారం నాడు విజయనగరంలో ఆయన పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైయస్సార్ పార్టీ పరిపాలనలో రైతులకు హింసలు పెట్టడం వల్లే వైసిపి ను ఇంటికి పంపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు సంబంధించినంత వరకు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను సకాలంలో పూర్తి చేస్తుందని ఆయన అన్నారు. వైసీపీ నాయకుల్లారా మీ పాలనలో ఎక్కడైనా రైతులు సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు సంబంధించి వందల వేల కోట్లు వైసీపీ నాయకుల్లారా మీ పాలనలో ఎక్కడైనా రైతులు సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు సంబంధించి వందల వేల కోట్లు బకాయిలను రైతులకు చెల్లించకుండా రైతులను ఇబ్బంది పెట్టిన పరిస్థితి మీకు గుర్తు రావడం లేదా అని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ పాలనలో రైతు సంక్షేమం కోసం పూర్తిగా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో పాలకవర్గం పనిచేస్తుందన్నారు. వ్యవస్థలో అన్నింటినీ పర్యవేక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నందున ఎక్కడ ఇటువంటి అక్రమాలు జరిగిన సహించేది లేదన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో రైతు సంక్షేమం కోసం పూర్తిగా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో పాలకవర్గం పనిచేస్తుందన్నారు. వ్యవస్థలో అన్నింటినీ పర్యవేక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నందున ఎక్కడ ఇటువంటి అక్రమాలు జరిగిన సహించేది లేదన్నారు. సీజనల్గా రైతులకు అవసరమైన ఎరువులను మందులను కూటమి ప్రభుత్వం సకాలంలో అందిస్తున్నప్పటికీ చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్యాలు ప్రకటిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రక్క తోవ రాజకీయాలు మానుకుంటే వైసీపీ నాయకులకు కాలం కలిసి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ పేరుతో వైసిపి పాలనలో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రక్క తోవ రాజకీయాలు మానుకుంటే వైసీపీ నాయకులకు కాలం కలిసి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ పేరుతో వైసిపి పాలనలో 1100 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ను కట్టకుండా రైతులను ఇబ్బంది చేసిన చరిత్ర వైసీపీది అన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులు పైన వైసిపి నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని ఈ సందర్భంగా హితువు పలికారు.

# రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

**- యూరియా కొరత కేవలం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నంలో బాగంగానే వైసీపీ దుష్ప్రచారమే**

**- రైతులు కోరిన వెంటనే యూరియా ఎరువులు సరఫరా.**

**- అమడగూరు మండలంలో పర్యటించిన సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి.**

ఆమడ గూరు: ఎల్లో సింగం)
రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలం చీకిరోళ్ళపల్లిలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పెద్దక బయారెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఇటీవల మృతి చెందిన సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన బయా రెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులకు అవసరమైనంత యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకే వైసిపి నాయకులు యూరియా కొరత అంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రైతులు కోరిన వెంటనే వారికి అవసరం మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా ఎరువులు స్థానికంగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు . వర్షాకాలంలో అక్కడక్కడ వరి సాగు విస్తీర్ణం పెరిగిందని అయినప్పటికీ ప్రభుత్వం రైతులకు కావాల్సినంత యూరియా ఎరువులను సరఫరా చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇంకా ఎక్కడైనా ఎరువులు కొరత ఉన్నట్లు మా దృష్టికి లేదా స్థానిక వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతిరోజు రైతులకు కావాల్సిన యూరియా ఎరువులు సరఫరా అవుతున్నాయని ఎక్కడ సమస్య లేదని ,ఒకవేళ ఒకటి రెండు చోట్ల అలాంటి సమస్య ఉన్నట్లయితే వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. యూరియా ఎరువులను ఎక్కడైనా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే సంబంధిత వ్యవసాయఅధికారులుసిబ్బంది,సంబంధిత వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. గురువారం బుక్కపట్నం మండలం గూనిపల్లి లో కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా రైతులకు 140 బస్తాల ఎరువులు



పంపిణీ చేశారని తెలిపారు. జిల్లాకు ఈరోజు పది టన్నులు వరకు యూరియా ఎరువులు వచ్చాయని అదేవిధంగా శుక్రవారం మరో 12 టన్నులు యూరియా ఎరువులు జిల్లాకి రానున్నట్లు ఎమ్మెల్యే పల్లె ఎరువులు జిల్లాకి రానున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. యూరియా ఎరువులు లేవనీ రైతులెవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి రైతాంగానికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు అమడ గూరు మండల టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ,యువ నాయకుడు శ్యామ్ బాబు, శివారెడ్డి, టిడిపి మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప బోడెప్ప నాగేంద్ర కుమార్ రెడ్డి, కుమార్ రెడ్డి, రామకృష్ణ, భాస్కర్ ఆకులపల్లి రామచంద్ర రెడ్డి ,రఘువీరారెడ్డి ,రాధిక ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం

**- ధర్మవరం నుంచి మన భాగస్వామ్యం అందరికంటే ఎక్కువగా ఉండాలి**

**- పార్టీ శ్రేణులకు టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు**

**- ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామన్న శ్రీరామ్**



అనంతపురం ఎల్లో సింగం)
ఈనెల 10న అనంతపురం వేదికగా జరగబోయే సూపర్ సిక్స్–సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని.. పార్టీ శ్రేణులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంకి సంబంధించి ఆయన పార్టీ ముఖ్య నాయకులతో ధర్మవరంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 10వ తేదిన సభకు ఎంత మంది వెళ్లాలి.. దీనికి ఇప్పటి నుంచి ఎలాంటి సన్నాహకాలు చేయాలన్న దానిపై చర్చించారు. పార్టీ నాయకుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో కీలకంగా ఉన్న సూపర్ సిక్స్ ను ఏడాది కాలంలో విజయవంతంగా అమలు చేసిన ప్రభుత్వం మనదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ప్రజలకు నేరుగా రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ప్రజలకు నేరుగా మేలు చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మెగా డీఎస్సీ వంటివి అమలు చేయడం పట్ల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మెగా డీఎస్సీ వంటివి అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ ఆనందాన్ని మన జిల్లాలోనే పంచుకోవాలని పార్టీ పెద్దలు నిర్ణయించినట్టు శ్రీరామ్ తెలిపారు. గతంలో మనం చెప్పిన ప్రకారం జిల్లాలో 14 నియోజకవర్గాల్లో గెలుస్తా మన్నామని.. ఇది చేసి చూపించామన్నారు. ఇప్పుడు మనం ఈ సభను కూడా విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. సభకు ఇంకా 5రోజులు సమయం ఉన్నందున జన సమీకరణపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కో–ఆర్డినేషన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇందులో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రభాకర్, ధర్మవరం అబ్జర్వర్ నాగేంద్ర ప్రసాద్ ఉన్నారన్నారు. వీరితో కూడా రెండు రోజుల్లో సమావేశం ఉంటుందని శ్రీరామ్ తెలిపారు...

# కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్





విజయనగరం ఎల్లో సింగం)
రాష్ట్రమంతా భూగర్భ జలాలు పెంపొందించే దిశగా ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని, అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ లు అందరూ భూగర్భ జలాలు పెంపుపై దృష్టి సారించాలని సి ఎస్ విజయానంద్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ల తో ప్రభుత్వ ప్రధాన ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎంఐ ట్యాంకులు %ఛ% భూగర్భ జలాలు , సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, యూరియా లభ్యత %ఛ% ధర నిర్ణయం, సౌర/పవన విద్యుత్ ప్రాజెక్టులుకు సంబంధించిన భూ సమస్యలు, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు, తదితర అంశాలపై కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లా లో 215 గ్రామాల్లో చెరువులు , కల్వర్టులు మరమ్మత్తులకు త్వరితగతిన ప్రణాళిక తయారుచేసి వారం లో గా పనులు పూర్తిచేయాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ , నీటిపారుదల అధికారులను ఆదేశించారు. జిల్లాలో రోజుకు 100 చెరువులు నిర్దేశించుకొని పనులు పూర్తిచేయాలని అన్నారు. పనుల పురోగతి పై ప్రతి రోజూ సమీక్ష నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ ను ఆదేశించారు. యూరియా పై పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందిస్తూ రిజాయిండర్ లు ఇవ్వటం జరిగిందని, జిల్లా లో యూరియా తగినంత నిల్వలు ఉన్నాయని సి ఎస్ కు వివరించారు. ఈ సమావేశం లో సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, సి పి ఓ బాలాజీ, జిల్లాపరిషత్ సి ఈ ఓ సత్యనారాయణ , నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ,జిల్లా వ్యవసాయాధికారి రామారావు, మార్క్ఫెడ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డ్వామా పి డి శారద దేవి, నీటిపారుదల అధికారులు, నెడ్కాప్ అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు జిందాల్ నిర్వాసితుల భూమి తిరిగి వారికే ఇచ్చేయండి

## ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ అభ్యర్థన




శృంగవరపుకోట, బొడ్డవార ఎల్లో సింగం)
గురువారం బొడ్డవర లో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి దండాలు పెడుతూ మా భూమి మాకు తిరిగి ఇవ్వాలని నిర్వాసితులందరూ ముక్తకంఠంతో కోరారు 73 రోజులుగా జిందాల్ నిర్వాసితులు ఆందోళన నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక ఉప కలెక్టర్ ను పంపించి జిందాల్ మోసాలతొ నష్టపోయిన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవడం శుభ పరిణామమేనని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ అన్నారు, ఆ దరఖాస్తుల స్వీకరణతో సరిపెట్టకుండా మోసపూరితంగా దళిత గిరిజన పేదరైతుల నుంచి లాక్కున్న భూమిని వెంటనే నిర్వశిత రైతులందరికీ ఇవ్వాలని చల్లా జగన్ డిమాండ్ చేశారు నిన్న జరిగిన గ్రామసభలో నిర్వాసిత రైతులందరూ కోరిన ఏకైక డిమాండ్ మా భూమి మాకు ఇచ్చేయాలని మాత్రమే కోరారు అన్నారు . కంపెనీ కడతానని, ఆ కంపెనీలో భూమిపోయిన రైతు పిల్లలందరికీ ఉద్యోగాలు ఇస్తానని, భూమికి సరి సమానమైన వాటాగా షేర్లు రూపంలో కంపెనీలో హక్కు కల్పిస్తామని చెబితే ప్రభుత్వం మాకు ఇచ్చిన మొత్తం డి పట్టా భూములన్ని ఇచ్చేసామన్నారు, ఇప్పుడు కంపెనీ కట్టకపోగా మావద్ద లాక్కున్న భూమిని వేరే పెద్దలకు పారిశ్రామిక రియల్ ఎస్టేట్ పేరుతో అమ్మకానికి సిద్ధం చేయడం సిగ్గుచేటు అన్నారు మా వద్ద భూము లేకుండా చేసినందువల్ల మా కుటుంబాలన్నీ చిన్న భిన్నం అవడమే కాకుండా మా కుటుంబాలలో ఒక తరమే సర్వనాశనం అయిపోయింది అన్నారు దళిత గిరిజన పేదరైతుల నుంచి లాక్కున్న భూమిని వెంటనే నిర్వశిత రైతులందరికీ ఇవ్వాలని చల్లా జగన్ డిమాండ్ చేశారు నిన్న జరిగిన గ్రామసభలో నిర్వాసిత రైతులందరూ కోరిన ఏకైక డిమాండ్ మా భూమి మాకు ఇచ్చేయాలని మాత్రమే కోరారు అన్నారు . కంపెనీ కడతానని, ఆ కంపెనీలో భూమిపోయిన రైతు పిల్లలందరికీ ఉద్యోగాలు ఇస్తానని, భూమికి సరి సమానమైన వాటాగా షేర్లు రూపంలో కంపెనీలో హక్కు కల్పిస్తామని చెబితే ప్రభుత్వం మాకు ఇచ్చిన మొత్తం డి పట్టా భూములన్ని ఇచ్చేసామన్నారు, ఇప్పుడు కంపెనీ కట్టకపోగా మావద్ద లాక్కున్న భూమిని వేరే పెద్దలకు పారిశ్రామిక రియల్ ఎస్టేట్ పేరుతో అమ్మకానికి సిద్ధం చేయడం సిగ్గుచేటు అన్నారు మా వద్ద భూము లేకుండా చేసినందువల్ల మా కుటుంబాలన్నీ చిన్న భిన్నం అవడమే కాకుండా మా కుటుంబాలలో ఒక తరమే సర్వనాశనం అయిపోయింది అన్నారు మమ్మల్ని మోసం చేసిన జిందాల్ పై చర్యలు తీసుకొని 2013 చట్టం ప్రకారం మా భూములు మాకు వెంటనే ఇవ్వాలని నిర్వాస్తులు అందరూ దండం పెట్టి మరి వేడుకోవడం జరుగుతుందన్నారు జిల్లా అధికారులు పెట్టుబడిదారుల వైపు కాకుండా పేద ప్రజానిక వైపు ఉండాలని జగన్ కోరారు

# పేదల పెన్నిధి, పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.....**

**- మొత్తం102 మందికి రూ. 57,84,8 09 ల విలువైన చెక్కుల పంపిణీ....**

**- కూటమి అధికారంలోకి వచ్చాక 18 దఫాలుగా రూ.3.50 కోట్ల చెక్కుల పంపిణీ....**




ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు పెద్దన్నగా, పేదల పెన్నిధిగా, పేదల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెంలో కాపు కళ్యాణ మండపం గురువారం జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాలకు కలిపి 98 చెక్కులు, 4 ఎల్వోసీలు మొత్తం 102 మందికి రూ.57,84,809లు సహాయంగా అందించామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే 18 దఫాలుగా 434 మందికి రూ. 3.50కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందని ద్రాక్షగా ఉండేదని ఆయన విమర్శించారు. అటు ఆరోగ్యశ్రీలో వీలుకాని, ఇన్సూరెన్సు లేని పేద వర్గాల వారు ఆస్తులు అమ్ముకుని, అప్పుల పాలై గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ సాయం కోసం ఎదురు చూస్తూ ఉంటే అరకొరగా, తమ వంధి మాగధులకు మాత్రమే ఇచ్చిన దుస్థితి జగన్ హయంలో నెలకొని ఉండేదని వ్యాఖ్యానించారు. కూటమి అధికారంలోకి వచ్చాక చేతికి వెన్నెముక లేదు అన్నట్లుగా విరివిగా పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందుతుందని అన్నారు. అనంతరం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 18 మందికి రూ. 11.05 లక్షలు,రావులపాలెం మండలానికి చెందిన 38 మందికి రూ. 22.33 లక్షలు, కొత్తపేట మండలానికి చెందిన 30 మందికి రూ. 16.27 లక్షలు, ఆలమూరు మండలానికి చెందిన 16 మందికి రూ. 8.18లక్షలు, 4 ఎల్వోసీలకు గాను రూ. 8.10లక్షలు మొత్తం 102 మందికి రూ. 57,84,809ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,గుత్తుల రాంబాబు, ముదునూరి వెంకటరాజు,ఈదాల సత్యనారాయణ మూర్తి, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాకు త్వరలో చేరనున్న2,147 టన్నుల యూరియా

విజయనగరం, ఎల్లో సింగం)
విజయనగరం జిల్లాలో ఖరీఫ్ సాగు ఇప్పటికే 88% విత్తడం,ఊడ్పులు పూర్తయ్యాయి. 2.7 లక్షల ఎకరాలలో పంటలువివిధ దశల్లో ఉన్నాయి. గత సంవత్సరం ఇదే సమయానికి 2.24 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు విత్తడం జరిగింది. అంటే ఈ ఏడాది 33 వేల ఎకరాలలోముందుగా సాగు మొదలైంది. ఈ ఏడాది జిల్లాలో వరి పంట 2.12 లక్షల ఎకరాలు , మొక్కజొన్న 24,310 ఎకరాలు, ప్రత్తి పంట 4,220 ఎకరాలు, చెరుకు 5,830 ఎకరాల్లో సాగు అవుతోంది.ఇంతేకాక,ఉద్యాన పంట అయిన ఆయిల్ పామ్ 3,400 ఎకరాల్లో సాగులోఉంది, ఈ పంటలన్నిటికీ యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువులు అవసరం అవుతాయి. జిల్లాలోఏప్రిల్ నెల నుండి ఖరీఫ్ లో ఇప్పటి వరకు 14,581 మెట్రిక్ టన్నులు యూరియా రావడం జరిగింది. ఈ ఖరీఫ్ లో ఇప్పటికే 26,230 మె.టన్నులు యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగింది.జిల్లాలో 352 రైతు సేవ కేంద్రాలు 33 సొసైటీల ద్వారా రైతులకు ఎరువులు అందించడం జరుగుతోంది. జిల్లాకు యూరియా ప్రధానంగా గంగవరం పోర్టు నుండి, విజయనగరం రైల్వే రేక్ పాయింట్ నుండి అందుతోంది. సెప్టెంబర్ నెలలో గత మూడు రోజుల్లో 748 మెట్రిక్ టన్నులు యూరియా జిల్లాకు సరఫరా అయింది. వచ్చే వారం రోజుల్లో 697 మెట్రిక్ టన్నులు యూరియా కోరమండల్ కంపెనీ ద్వారా కాకినాడ పోర్టు నుండి సరఫరా కానుంది. కోరమండల్ నుండే , కారైక్కల్ పోర్టు నుండి 450 మె. టన్నులు, %ఖూా% కంపెనీయూరియా 1000 టన్నులు రోడ్డు మార్గం లో రానుంది. అంటే రానున్న కొద్ది రోజుల్లో మొత్తం 2,147 మెట్రిక్ టన్నులు యూరియా జిల్లాకు చేరనుంది. జిల్లాలో అన్ని మండలాలకు పంటల సాగు అవసరాలకు, ప్రాధాన్యతనిస్తూయూరియాను అందుబాటులో ఉంచడం జరుగుతున్నది.

# జెడ్పీ చైర్ పర్సన్ పుట్టిన రోజు సందర్భంగా ప్రింటర్, స్కానర్, జెరాక్స్ పంపిణీ



ఈ నెల సెప్టెంబర్ 05 తేదీ న జరుగు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారి జన్మదిన వేడుకలు ముందుగానే ఘనంగా జరిగిన వేడుకలలో పాల్గొన్న మనసిరమ్మ ఈరోజు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదినం సెప్టెంబర్ 05 తేదీ సందర్భంగా ముందుగానే ఘనంగా జరిగిన వేడుకలలో వారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర (సిరమ్మ) పాల్గొన్నారు.ముందుగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీశ్రీ పైడితల్లిఅమ్మవారిని దర్శించి అమ్మవారికి పట్టు వస్త్రములను, పసుపు కుంకుమలను సమర్పించి చిన్న శ్రీను పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం శ్రీ పైడితల్లి అమ్మ వారి గుడి వద్ద ప్రసాదం పంపిణీ చేసారు. అనంతరం వైష్ణవ వీధిలో ఉన్న డెఫ్ %ఒ% డంబ్ శ్రీ శ్రీశ్రీ పైడితల్లిఅమ్మవారిని దర్శించి అమ్మవారికి పట్టు వస్త్రములను, పసుపు కుంకుమలను సమర్పించి చిన్న శ్రీను పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం శ్రీ పైడితల్లి అమ్మ వారి గుడి వద్ద ప్రసాదం పంపిణీ చేసారు. అనంతరం వైష్ణవ వీధిలో ఉన్న డెఫ్ %ఒ% డంబ్ స్కూల్ పిల్లల మధ్య కేకు కటింగ్ చేశారు.అనంతరం స్కూల్ పిల్లలు తో కొంత సేపు గడిపారు.అనంతరం స్కూల్ యాజమాన్యం వారి కోరిక మేరకు వారికి ప్రింటర్, స్కానర్, జెరాక్స్ పంపిణీ చేశారు. అనంతరం వైష్ణవ వీధిలో ఉన్న డెఫ్ %ఒ% డంబ్ స్కూల్ పిల్లల మధ్య కేకు కటింగ్ చేశారు.అనంతరం స్కూల్ పిల్లలు తో కొంత సేపు గడిపారు.అనంతరం స్కూల్ యాజమాన్యం వారి కోరిక మేరకు వారికి ప్రింటర్, స్కానర్, జెరాక్స్ పంపిణీ చేశారు.తరువాత జిల్లా పరిషత్ కార్యాలయం వారు ఏర్పాటు చేసిన కేకు కటింగ్ కార్యక్రమం లో పాల్గొని అక్కడ జరుగు రక్తదాన శిబిరములో పాల్గొన్నారు. ఈ యొక్క కార్య క్రమంలో జిల్లా పరిషత్ సిబ్బంది, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన

## శాసనసభ్యులు వనమాడి కొండబాబు



నగర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లను నేడు కూటమి ప్రభుత్వం కొత్త రోడ్లను వేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.దుమ్ముల పేట నుండి కుంభాభిషేకం వరకు నిర్మిస్తున్న రోడ్లను గురువారం శాసనసభ్యులు కొండబాబు నగరపాలక సంస్థ మరియు %ఖూా% అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కాకినాడ నగరంలో రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం మరియు కాకినాడ బీచ్ కు వెళ్లే ప్రధాని రహదారి పెద్ద పెద్ద గొంతులు ఏర్పడి రోడ్డు పాడై ప్రమాదాలు జరిగిన గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రమణయ్యపేట నుండి పాత పోర్టు పోలీస్ స్టేషన్ వరకు 100 అడుగుల రోడ్డు నిర్మిస్తే గత వైసిపి ప్రభుత్వం అర కిలోమీటర్ రోడ్డు వెయ్యలేకపోగా డంపింగ్ యార్డ్ చెత్తతో రోడ్డుపై అడ్డుగా వేసి ప్రజలు రాకపోకలు సాగించలేని విధంగా తయారు చేశారని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం రహదారి గుండా నిత్యం వేల వాహనాలు పోర్టుకు మరియు ఇతర ప్రాంతాలకు నిత్యం ప్రయాణం సాగిస్తుంటాయని, నేడు కూటమి ప్రభుత్వం ఈ ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చి నూతన రోడ్డు నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో %ఖూా% ప్రతినిధులు జాకబ్, కోస్ట్ గార్డ్ అధికారులు మరియు స్థానిక నాయకులు తుమ్మల రమేష్, అల్లం రాజు, మూగు రాజు, ఎరుపిల్లి రాము, చొడపిల్లి సతీష్, ఎలిపే శ్రీనివాస్, మోస పేతురు, అర్జిల్ల దాసు, చీకట్ల ఆనంద్, మోస అబ్బాయి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పుట్టపర్తిగా మారుద్దాం

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి ఎల్లో సింగం)
పుట్టపర్తి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మారుద్దామని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా మారుద్దామని పుట్టపర్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోస్టర్ ను ఎమ్మెల్యేగా ఆవిష్కరించారు. పుట్టపర్తి పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. పట్టణంలో ఫ్లెక్సీలు కూడా నిషేధించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లు , ప్లాస్టిక్ బాటిల్లు విక్రయాలు పూర్తిగా నిషేధించేలా ప్రజల్లో మున్సిపల్ అధికారులు చైతన్యం తీసుకురావాలని



సూచించారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకం ఎంతో ప్రమాదకరమని దీనివల్ల క్యాన్సర్ వంటి జబ్బులు ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువుగా ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి జనపనార సంచులు , బట్ట బ్యాగులు ప్రత్యేకంగా వాడితే ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఇకపై పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ , ఫ్లెక్సీలు వాడకం పూర్తిగా నిషేధించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు.

# కలెక్టర్ ఆనంద్ తో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భేటి

- పెన్నా పొర్లు కట్టలు పటిష్టం చేయండి.
- కనిగిరి రిజర్వాయర్ మట్టికట్ట, షట్టర్లు బలోపేతం చేయండి.
- రానున్న రబి సీజన్ సందర్భంగా సాగునీటి కాలువల మరమత్తులు చేయండి.
- షుగర్ ఫ్యాక్టరీ రైతులతో చర్చించి కోవూరు పారిశ్రామికాభివృద్ధికి సహకరించండి.
- మైపాడు వద్ద బకింగ్ హాం కెనాల్ సుందరీకరణలో ఉద్యానవన శాఖను భాగస్వామ్యం చేయండి.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



కోవూరు ఎల్లో సింగం (
రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పెన్నానది కరకట్టలు బలోపేతం చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జిల్లా కలెక్టర్ ఆనంద్ గారిని కోరారు. ఇప్పటికే సోమశిల జలాశయంలో 65 టిఎంసిల నీళ్లు చేరిన నేపథ్యంలో త్వరితగతిన చర్యలు ఇప్పటికే సోమశిల జలాశయంలో 65 టిఎంసిల నీళ్లు చేరిన నేపథ్యంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గురువారం నెల్లూరు పరిధిలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆనంద్‌ను కలిసి ఆమె పలు విషయాలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కనిగిరి రిజర్వాయర్ మట్టికట్టను బలోపేతం చేయడంతో పాటు.. షట్టర్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే రానున్న రబీ సీజన్ నేపథ్యంలో సాగునీటి కాలువలకు మరమ్మతులు చేస్తే నీటి పారుదల సౌకర్యాలు మెరుగుపడతాయని ఆమె కలెక్టర్‌కు వివరించారు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, రైతుల సమస్యలను కూడా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రైతులకు సంబంధించి కేసుల విషయాలను కలెక్టర్‌తో చర్చించారు. దాంతో పాటు పి4 కార్యక్రమం కింద మైపాడు వద్ద చేపట్టిన బకింగ్ హమ్ కెనాల్ సుందరీకరణ పనులను ఉద్యాన శాఖ అధికారులు పర్యవేక్షించి కావాల్సిన మొక్కలు, పచ్చదనం కోసం తగిన చర్యలు తీసుకోవాల్సిన అంశాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రబీ ధాన్యం సేకరణ విషయంలో మిల్లర్లపై పౌర సరఫరాల శాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేసేలా సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తన దృష్టికి తెచ్చిన అంశాలపై పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్‌తో భేటీలో రైతు నాయకులు విజయకృష్ణా రెడ్డి, లక్ష్మయ్య, సింగరి వీరరాఘవలు, పాకం వెంకయ్య, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం బ్రహ్మోత్సవాల్లో టీటీడీ పట్టువస్త్రాలు సమర్పణ

## టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



కాణిపాకం: ఎల్లో సింగం
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం నందు గల స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుమల నుండి స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడు, (రాజగోపాల్ నాయుడు) కుటుంబ సమేతంగా దేవస్థానం అతిథిగృహం నుండి మేల తాళాల నడుమ ఆలయానికి విచ్చేసి సుభద్ర మండపం దగ్గర పరివాటం కట్టుకొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈఓ లోకనాథం ,కాణిపాకం దేవస్థానం ఏఈవోలు రవీంద్రబాబు, ధనపాల్, సూపర్డెంట్లు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాక దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, వేద పండితులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని వినతి....

### జ్యూట్ మిల్లు భూమిలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి - సీపీఐ డిమాండ్



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని జ్యూట్ మిల్లను కొనుగోలు చేసిన వ్యక్తులు, బరితెగించి జూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో గతంలో రెవెన్యూ యంత్రాం గం ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించి ఆ స్థలాన్ని కబ్జా చేశారని, కబ్జాకు పాల్పడిన వ్యక్తు లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న,సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ లు డిమాండ్ చేశా రు. గురువారం తహసీల్దార్ ఎం శ్రీను కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం గా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న మాట్లాడుతూ శ్రీలక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్ భూముల్లో ప్రభుత్వ భూ మి కబ్జా జరుగుతుందని గతంలో పలు మార్లు బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగాని కి ఫిర్యాదు చేసిన రెవెన్యూ యంత్రాం గం ఎటువంటి చర్యలు తీసుకోకపోవ డం వలన ఇదే అదునుగా శ్రీలక్ష్మీ శ్రీనివా స జ్యూట్ మిల్ భూముల్లో ఉన్న ప్రభు త్వ భూమిని భూ కబ్జాదారులు రెచ్చి పోయి కబ్జా చేసి చదును చేస్తున్నారని . ఏదైతే శ్రీలక్ష్మీ శ్రీనివాస భూముల్లో భూ కబ్జాలపైన సమగ్ర విచారణ చేపట్టి కబ్జా లకు గురి అయినటువంటి ప్రభుత్వ భూములను రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరు పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు రాకోటి నాగమ్మ. సీపీఐ పట్ట ణ సహాయ కార్యదర్శి గొల్లపల్లి తౌడు. పాలూరి కృష్ణ పాల్గొన్నారు..

## బిజెపి రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జీ ని కలిసిన NT DNT అరబోల్ నాగరాజు



ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ సెప్టెంబర్ 4 ఎల్లో సింగం
NT DNT అరబోల్ నాగరాజు మాట్లాడుతూ సంచార అర్ధ సంచార సభ విజయవంతమైనందుకు మధు కర్ జి కి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అలాగే పార్టీని బలపతం చేయాలని వారికి సూచించారు.

## డాలర్ దివాకర్ రెడ్డి కృషి ఫలించింది

## శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారం



తిరుపతి సెప్టెంబర్ 4(ఎల్లో సింగం)
శెట్టిపల్లి భూ సమస్య పరిస్కారిస్తూ క్యాబినెట్ ఆమోదం కనీసం రెండు సెంట్లు ఫ్లాట్స్ ఓనర్ల కు ఇవ్వాలని నిర్ణయం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కృషికి అభినందనలు ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని తిరుపతి శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్రవేసింది రెవెన్యూ విభాగం ప్రతిపాదించిన 173 వ జీవో సవరిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదం తెలిపింది. ఫ్లాట్స్ ఓనర్స్ కు కనీసం రెండు సెంట్లు భూమి ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి రెండు రోజులుగా విజయవాడలోనే వుంటూ క్యాబినెట్ అజెండాలో శెట్టిపల్లి భూ సమస్యను అదనపు అజెండాగా చేర్చడానికి విశేషంగా కృషి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోను యువ నాయకులు మంత్రి నారా లోకేష్ తోను చర్చించి శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరించడానికి శ్రమించారు. శెట్టిపల్లి రైతులు, ఫ్లాట్స్ కొనుగోలుదారులు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విడివికె కేంద్రాలు సందర్శన

సీతంపేట సెప్టెంబర్ 4 (ఎల్లో సింగం)
మండలంలోని విడివికె కేంద్రాలను డిఆర్డిఎ పీడీఎం. సుధారాణి గురువారం సందర్శించారు. మండ విడివికె మోడల్గాతయారు చేస్తే చీపుర్లకు కొంత గిట్టుబాటు ధర వస్తుందనిఅన్నారు.పార్వతీపురంలో కేవలం అటవీ ఉత్పత్తులు షాప్ పెట్టాలని కలెక్టర్ఆదేశించారని చెప్పారు. ముడిసరుకులు ప్లాస్టిక్ లో మోడల్స్ తక్కువధరకు వచ్చేలా తయారు చేయాలన్నారు. దిబ్బగూడలో పేపర్ ప్లేట్సుయారు కేంద్రాన్ని సందర్శించారు. అదేవిధంగా స్త్రీ నిధి రుణాలురికవరీ చేయాలన్నారు. పీడీ వెంట డిపిఎం రమణ, అనిల్, సురేష్,ఎపిఎం కమలకుమారి, సీసీలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం

# విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐ.పి.ఎస్.,

**- పోలీసు స్టేషను పరిధిలో నేరాల నియంత్రణకు సాధ్యమైనన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్**

**- రహదారి ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్**

**- భోగాపురం ఎయిర్పోర్టు ఏర్పాటు కానున్నందున ఎటువంటి నేరాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్**

విజయనగరం, ఎల్లో సింగం)

వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ సెప్టెంబరు 4న భోగాపురం పోలీసు స్టేషన్ సందర్శించి, స్టేషను ప్రాంగణాన్ని, పోలీసు బిల్డింగ్ లోని గదులను, ప్రాపర్టీ రూం, లాకప్ గదులను పరిశీలించారు.పోలీసు స్టేషను ప్రాంగణంలో సీజ్ చేసి ఉన్న వాహనాలను పరిశీలించి, ఆయా వాహనాలు ఏ కేసులో సీజ్ చేసారన్నవిషయాలను అధికారులను అడిగి తెలుసుకొని, చట్ట ప్రకారం సీజ్ చేసిన వాహనాలను డిస్పోజ్ చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. వార్షిక తనిఖీకి భోగాపురం విచ్చేసిన జిల్లా ఎస్పీ విజయనగరం డిఎస్పీఎం.శ్రీనివాసరావు, భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్ పూల మొక్కను అందించి స్వాగతం పలకగా, పోలీసుల నుండి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – జాతీయ రహదారిపై రహదారి ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలజరుగుటకు కారణాలను గుర్తించి, చర్యలు చేపట్టాలన్నారు. సైబరు నేరాలను నియంత్రించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రధానమని, అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పోలీసుశాఖ రూపొందించిన సందేశాత్మక వీడియోలను క్షేత్ర స్థాయిలో ప్రదర్శించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో నమోదవుతున్న కేసుల తీరును జిల్లా ఎస్పీ వరిశీలించి, ఆయా కేసులను సమీక్షించారు. నేరాల నియంత్రణ, కేసుల మిస్టరీ ఛేదనలో సిసి కెమెరాలు చాలా ముఖ్య భూమికను పోషిస్తున్నాయన్నారు. నేర నియంత్రణలో భాగంగా పోలీసు స్టేషను పరిధిలో సాధ్యమైనన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు. గ్రామ సందర్శనలు తరుచూ చేయాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామాల్లో వల్లెనిద్ర చేపట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గుర్తించి, నియంత్రించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడా జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని, పేకాటలు, కోడి పందాలను నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషను పరిధిలో జరిగే ట్రాన్స్ ఫార్మర్ల చోరీలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ ఉందల్ ఆదేశించారు.అనంతరం, జిల్లా ఎస్పీ గారు రిసెప్షను రిజిస్టరును పరిశీలించి, ఫిర్యాదులను ఏవిధంగా రిజిస్టరులో నమోదు చేస్తున్నది, డిస్పోజ్ చేస్తున్నది పరిశీలించారు. జనరల్ డైరీ, సెంట్రీ బుక్కు, బీటు బుక్కులు, డ్యూటీ రోస్టరు, విలేజ్ రోస్టరు, కేడి చెక్ రిజిస్టరు, క్రైం అబ్ స్ట్రాక్ట్, క్రైం చార్టు, సిడి ఫైలు న్ను తనిఖీ చేసారు. దర్యాప్తులో ఉన్న కేసుల సిడి ఫైల్స్ ను పరిశీలించి, దర్యాప్తు జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, వారంలో ఒకరోజున వారిని స్టేషనుకు పిలిపించి,కౌన్సిలింగు చేయాలన్నారు. పోలీసు స్టేషను నూతనంగా ఇచ్చిన కంప్యూటర్సును జిల్లా ఎస్పీ పరిశీలించి, వాటిని సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. నేరాలను నియంత్రించేందు ఈ పహారాతో కట్టుదిట్టమైన చర్యలు చేయాలన్నారు. పోలీసు సిబ్బంది దత్తత గ్రామాలు తరుచూ సందర్శించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. అనంతరం, భోగాపురం పోలీసు స్టేషనులో ప్రాంగణంలో జిల్లా ఎస్పీ మొక్కలను నాటారు. పోలీసు స్టేషన్ లో పని చేసే సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై, విధి నిర్వహణలో వారిఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో పోలీసు సిబ్బందికి కంప్యూటరు పరిజ్ఞానం చాలా అవసరమని అందుకు అనుగుణంగా సిబ్బంది తమ నైపుణ్యాన్ని పెంపొదించుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. జిల్లా ఎస్పీ గారు పోలీసు స్టేషను సందర్శించిన సమయంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఎస్ఐలు పాపారావు, సూర్యకుమారి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది హాజరుగా ఉన్నారు.




## రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో శెట్టిపల్లి భూ సమస్య పరిష్కరించడం హర్షణీయం

తిరుపతి ఎల్లో సింగం)

సమస్య పరిష్కారం కావడానికి కృషి చేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ కు సిపిఎం పార్టీ అభినందనలు. సిపిఎం పార్టీ నగర కమిటీ సమావేశం నేడు యశోద నగర్ లోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ శెట్టిపల్లి భూ సమస్య గత ఏడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నటువంటి సమస్య అని అన్ సెటిల్మెంట్ గ్రామం కాబట్టి నీకు భూమిపై హక్కు కావాలంటే ల్యాండ్ పోలింగ్ చేయాలని 2015లో రిజిస్ట్రేషన్ బ్యాన్ చేశారు.అప్పటినుంచి దశాబ్ద కాలంగా బాధితులు ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ తుడా కార్యాలయాల వద్దకు కాళ్లు అరిగేలాగా ప్రదక్షిణలు చేశారని అన్నారు. ఈ సమస్య పరిష్కారం కావాలని మంత్రులను ముఖ్యమంత్రులను ప్రజాప్రతినిధులను అధికారులను అనేక సందర్భాలలో కలిసి చర్చించి సమస్యను వివరించిన దశాబ్ద కాలం పాటు తాత్సారం చేశారని కనీసం ఇప్పటికైనా రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిందని శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారం కావడం సంతోషకరమైన విషయమని సిపిఎం పార్టీ అభినందనలు తెలియజేస్తుందని అన్నారు. 3000 మందికి పైచిలుకు ఉన్నటువంటి బాధితుల సమస్యను వారి బాధను ప్రతి సోమవారం కలెక్టర్ బాధితుల సమస్యను ప్రత్యక్షంగా చూసినటువంటి తిరుపతి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఈ సమస్యను పరిష్కరించడానికి మంచి కృషి చేశారని ఎన్ని సమస్యలు ఎదురైనా మా భూమిని 50 నుండి




60 కేసుల వరకు వేసినా లక్షలాది రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి బాధితులకు న్యాయం చేయాలని వారి సమస్య న్యాయమైందని కృషిచేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ కు సిపిఎం పార్టీ అభినందనలు తెలియజేస్తుందని అన్నారు. తిరుపతి నగరంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు ఒక వేదిక పైకి వచ్చి ఈ సమస్య పరిష్కారం కావడానికి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం కార్యచరణ ప్రకటించడం, జిల్లా కలెక్టర్ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో వెళ్లి కలిసి సమస్య తీవ్రత గురించి చర్చించడం జిల్లా కలెక్టర్ ఈ సమస్య పట్ల సానుకూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగింది.ఈ సమస్య పరిష్కారానికి కలిసి వచ్చిన అఖిలపక్ష రాజకీయ పార్టీలకు సిపిఎం పార్టీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తుందని. నగరంలో ఉన్నటువంటి అనేక ప్రజా సమస్యల పట్ల రాబోయే రోజుల్లో ఇదే రకంగా అఖిలపక్ష పార్టీలన్నీ ఏకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తుంది అన్నారు.

## సారా రహిత మండలంగా సీతంపేట



సీతంపేట సెప్టెంబర్ 4(ఎల్లో సింగం)

సారా రహిత మండలం గామండలాన్ని తీర్చి దిద్దడానికి చర్యలు తీసుకోవడంజరుగుతుందని పాలకొండ ఎక్సైజ్ సర్కిల్ఇన్స్పెక్టర్ సూర్యకుమారి తెలిపారు. గురువారంస్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీబిడ్డిక ఆదినారాయణ అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ నవోదయ2 లో భాగంగా మొదటివిడత మండలంలో ఏ.బి.సి. కేటగిరీగావిభజించడం జరిగిందన్నారు. ఏ. కేటగిరిలోనాలుగు గ్రామాలు. బి. కేటగిరిలో రెండుగ్రామాలు. సి.కేటగిరీలో ఏడు గ్రామాలు గుర్తించిఆయా గ్రామాలలో దత్తత అధికారులనునియమించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాలలో గ్రామాలలో సర్పంచ్ వివిధ శాఖలకుచెందిన అధికారులతో గ్రామ కమిటీలు ఏర్పాటుచేశామన్నారు. మండల స్థాయిలో ఎంపీపీ చైర్మన్ గా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. కన్వీనర్ గాఎక్సైజ్ సీఐ తాసిల్దార్ ఎస్సై ఎంపీడీవో కమిటీసభ్యులుగా వ్యవహరిస్తారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీ కన్య.ఏఎస్ఐ అమ్మనారావు. పలువురు ఎక్సైజ్సిబ్బందిపాల్గొన్నారు

## సీతంపేట మండలంలో పీవో సుడిగాలి పర్యటన

సీతంపేట సెప్టెంబర్ 4(ఎల్లో సింగం)

సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ గురువారం సీతంపేట మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పూతిక వలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు చదువుకొని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారంరుచికరమైన భోజనం పెట్టాలని సిబ్బందికిసూచించారు. పాఠశాలపరిసరాలుపరిశుభ్రంగాఉండేలాచూసుకోవాలని వసతి గృహంలోవిద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాచర్యలు తీసుకోవాలన్నారు. అనంతరంవిద్యార్థినులతో కలసి భోజనం చేశారు. గూడంగికాలనీలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ సెంటర్ భవనాన్నిపరిశీలించారు. భవన నిర్మాణంలో నాణ్యత లోపించకూడదని



అన్నారు. పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇంజనీరింగ్సిబ్బందిక సూచించారు. మర్రిపాడు పిహెచ్సిపరిశీలించారు. పీహెచ్సీలోఅన్నివిభాగాలనుఆసుపత్రికి వచ్చే రోగులకుసకాలంలో వైద్య సేవలుఅందేలాచర్యలుతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏఏపీవో జి. చిన్నబాబు, డిఈ నాగభూషణ్, పిహెచ్ సీవైద్యాధికారులు, చాందిని తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా వుండాలి

నందిగామ, ఎల్లో సింగం)

నందిగామ పట్టణంలోని వాసవీ మార్కెట్ లో వాసవి మార్కెట్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని ఎంపీ కేశినేని శివనాథ్ తనయుడు, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు కేశినేని వెంకట్ ను ఘనంగా సత్కరించారు.వాసవీ మార్కెట్ యూత్ 43వ వార్షిక వినాయచవిత మహోత్సవాల ఏర్పాట్లు ఘనంగా ఏర్పాటు చేసినందుకు, వినాయకుడికి రూ.3.20 కోట్ల కరెన్సీ నోట్లతో అలంకరించిన నిర్వాహకులను అభినందించారు.

# వైసిపి వీడారు...టిడిపిలో చేరారు

**- బుచ్చి రూరల్ మండలంలో వైసిపి ఖాళీ**

**- ఎమ్మెల్యే ప్రశాంతమ్మ సమక్షంలో టిడిపిలో చేరికలు**

**- కొత్త పాత టిడిపి నాయకులు పరస్పర సమన్వయంతో పని చేసుకోవాలి.**

**- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నాయకులు పని చేయాలి.**

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

నాగమాంబాపురం (ఎల్లో సింగం ప్రతినిధి)

చంద్రబాబు నాయుడు ప్రజారంజక పాలనకు ఆకర్షితులై వైసిపి నాయకులు టిడిపిలో చేరుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం రూరల్ మండలం నాగమాంబాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఒంటేరు శ్రీహరి, పులి విజయ్‌కుమార్, యరగల శ్రీనివాసులు, అంబాటి శ్రీనివాసులు, షేక్ నాగూర్, బి. శశిదర్, షేక్ మౌలాలి, గడ్డం శివ, జి. శ్రీనివాసులు, షేక్ షారుఖ్, కరీంపాటి చంద్ర, చినిగి వంశీ, అంబటి చైతన్య, ముక్కు శ్రీనివాసులు తదితర ముఖ్య నాయకులు నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి సమక్షంలో వైసిపి వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంలో కలిసి పని చేసుకోవాలని సూచించారు. ప్రజలతో మమేకమై సచివాలయ సిబ్బంది సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనన్నారు. ఐకమత్యంగా గ్రామాభివృద్ధికి పాటు పడాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కొత్తగా టిడిపిలోకి చేరిన వైసిపి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము టిడిపిలో



చేరుతున్నట్టు నాగమాంబాపురం నాయకులు తెలిపారు. వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో జిల్లా టిడిపి సీనియర్ నాయకులు బీదా గిరిధర్, బుచ్చి మండల టిడిపి నాయకులు పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, బత్తల హరికృష్ణ, మోర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మోజులో ప్రభుత్వ అధికారులు

రంపచోడవరం సెప్టెంబర్ 4 (ఎల్లో సింగం ప్రతినిధి)

:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ప్రభుత్వ అధికారుల వైఖరిపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. సంవత్సరం గడిచినా ఈ ప్రాంతంలో ఉన్న అధికారులు ఇప్పటికీ వైఎస్సార్సీపీ నాయకులపై తమ మక్కువను తగ్గించుకోలేకపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం కి ఇటీవలే ట్రాన్స్ఫర్ అయినలి కూడా ఆయన 25 లక్షల వర్క్ నీ శంకుస్థాపన చెయ్యటానికి బయటికి వొచ్చి అది కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వల్ల కాంట్రాక్టర్ తో శంకుస్థాన చేశారు అలాగే ఈ మధ్య మొన్న వాగు లో పడి చనిపోయిన అబ్బాయి మృతదేహం ఏరియా హాస్పిటల్ లో ఉంటే మూడు రోజులు ఆదివాసీ నాయకులు హాస్పిటల్ లో ఉండి ధర్నా చేస్తే బయటకి రాని ఈ PO, ఇప్పుడు ఉన్న పళంగా వొచ్చి వైఎస్సార్ నాయకులతో కార్యక్రమాలు చెయ్యడం ఆశ్యపదంగా ఉంది.వొచ్చి కూటమి నాయకులకు తెలియకుండా గవర్నమెంట్ అధికారులతో తహసీల్దార్ బాలాజీ, %ఐజు = ఒ దీ% గారిని పెట్టుకొని కొబ్బరి కాయ కొట్టడం లో అంతర్యం ఏమిటి?లి 15 రోజులు నుండి చేస్తునట్టు వంటి వర్క్ ను ఎవరికి తెలియకుండా కొబ్బరి కాయ కొట్టడం ఏమిటి అని ప్రజలు రకరకాలుగా అనుకుంటున్నారు ఇది గతంలో కుదిరిన రహస్య



ఒప్పందాల్లో భాగమా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కాంట్రాక్టు పనుల కేటాయింపులోనూ ఇదే ధోరణి కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి. డివిజన్ స్థాయిలో జరిగే కాంట్రాక్టులు వైఎస్సార్సీపీ అనుకూల కాంట్రాక్టర్లకే కట్టబెట్టడం, లిఐటిడిఏ నిధులను గిరిజన బిడ్డల కోసం వినియోగించకుండా ముడుపులు తీసుకోవడమే అధికారుల విధానమైందని ఆగ్రహం వ్యక్తమవుతోంది.కూటమి నాయకులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని, సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్ర స్వర్ణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్.**

తిరుపతి, సెప్టెంబర్ 4(ఎల్లో సింగం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి వుందని,రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించబడిన తరుణం చరిత్రాత్మకమైన ఘట్టమని జల్లి మధుసూదన్ అన్నారు. ఈ నియామకం విజయదశమి 2025 నాటికి దేశంలోనే శక్తివంతమైన ఆర్గనైజింగ్ వ్యవస్థగా నిలిచిన రాష్ట్రీయ సేవా సంఘ్ 100 సంవత్సరాల శతదినోత్సవం జరుపుకుంటున్న సమయంలో రావడం తనకు గర్వంగా ఉందన్నారు. కేవలం ఒక ఆలోచనగా ప్రారంభమైన హిందూ సంఘటన ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి, నేడు భారతదేశ అధికారాన్ని శాసించే స్థాయికి ఎదగడం భారత చరిత్రలో విశిష్టమైన మార్పు అని అన్నారు.ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం లో భారత్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తూ, పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యలతో పాటు దేశ భవిష్యత్తు నిర్మాణంలోనూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్జి, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, జాతీయ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ సంతోషి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దయాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ,జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా నాయకులు టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నిషిదా రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు, ఇతర నాయకులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, జిల్లా, మండల స్థాయి నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎన్నో సమస్యలతో వెనకబడిన పరిస్థితిలో ఉంది. గత వైసిపి ప్రభుత్వ




పాలన రాష్ట్రాన్ని మరింత వెనుకబాటుగా మార్చింది. ఈరోజు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమిష్టి కృషితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోంది. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ సహకారం వల్ల ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదగడానికి మార్గం సుగమమవుతోంది.ఇలాంటి సవాళ్లతో కూడిన సమయంలో తనకు అప్పగించిన ఈ బాధ్యతను ఛాలెంజ్‌గా స్వీకరిస్తున్నానన్నారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, ఎన్జీవోలు, కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు అందరి సూచనలు,సలహాలు, సహకారాలతో సమాజంలో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని జల్లి మధుసూదన్ తెలిపారు.ఈ విలేకరుల సమావేశం లో వీరితో పాటు గోపి, చంద్రశేఖర్, బాలాజీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన చుక్క శ్రీదేవి

## విజయనగరం జిల్లా ఏపీటీఎఫ్ అభినందనలు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలు అందిస్తూ, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన చుక్క శ్రీదేవి ఈ ఏడాది విజయనగరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) విజయనగరం జిల్లా శాఖ నాయకులు పేర్కొన్నారు.బొబ్బిలి మండలంలోని పక్కి ప్రైమరీ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీదేవి తన బోధనా విధానాలతో విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, నైతిక విలువలు, సామాజిక చైతన్యం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో విశేష పాత్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చుక్క శ్రీదేవి సేవలు ఉపాధ్యాయ వృత్తికి ఒక ఆదర్శమని ఆమెను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేయడం ద్వారా ప్రభుత్వమే కాకుండా సమాజం కూడా ఆమె కృషిని సత్కరించింది. విద్యారంగానికి ఆమె అందిస్తున్న సేవలు మాకు గర్వకారణం" అని అన్నారు.అలాగే, ఉపాధ్యాయుల కృషి వల్లే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయని, శ్రీదేవి విజయం ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని వారు అభిప్రాయపడ్డారు.జిల్లా స్థాయిలో లభించిన ఈ గౌరవం, త్వరలోనే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలకు నాంది కావాలని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ఆకాంక్షించింది.శుక్రవారం ఉదయం విజయనగరం జిల్లా కలెక్టరేట్‌లో ఆమెకు ఘన సన్మానం ఏర్పాటు చేయనున్నట్టు ఏపీటీఎఫ్ నాయకులు ప్రకటించారు.

# జీడి మామిడి అంతర్ పంటలపైశిక్షణ

సీతంపేట సెప్టెంబర్ 4(ఎల్లో సింగం)

జీడిమామిడిలో అంతర్ పంటలపై శిక్షణఇప్పగూడలోగురువారంఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణకార్యక్రమంనిర్వహించారు.జీడిమామిడిలో వేసుకోవాల్సిన పసుపు, పైనాపిల్ సాగు విధానంపై రైతులకుఅవగాహన కల్పించారు. దీనిలో భాగంగా రస్తాకుంటబాయి నుంచి ఉద్యానశాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరాజు గిరిజన రైతులకు సాగు విధానాల గురించిఅవగాహన కల్పించారు. ఐటిడిఎ పిహెచ్ వెంకట గణేష్ ఇచ్చిన మారిషస్వెరైటీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాని గురించి అధిక దిగుబడి తక్కువపెట్టుబడి వివరించారు. ఉద్యాన అధికారి జయశ్రీ ఉద్యాన శాఖ ద్వారా లభించేపథకాలు గురించి అవగాహన కల్పించారు. దీని తర్వాత కెవికె ద్వారా ఇచ్చినపసుపు, పైనాపిల్ పరిశీలించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి జయశ్రీ ఉద్యాన శాఖ ద్వారా లభించేపథకాలు గురించి అవగాహన కల్పించారు. దీని తర్వాత కెవికె ద్వారా ఇచ్చినపసుపు, పైనాపిల్ పరిశీలించారు. కార్యక్రమంలోటిడిపి మండల అధ్యక్షులుసవర తోట మొకలింగం, వెలుగు సంస్థ డైరెక్టర్ సంజీవరావు, రైతులుతదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభను దిగ్విజయంగా నిర్వహిద్దాం

- వైసీపీ దుష్ప్రచారానికి సమాధనం అనంతపురం నుంచి ఇస్తాం
- ఎమ్మెల్యే దగ్గుపాటి, రాష్ట్ర, జిల్లా టీడీపీ నాయకుల వెల్లడి
- సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభా ఏర్పాట్లను పరిశీలించిన నేతలు





అనంతపురం ఎల్లో సింగం

ఈనెల 10న అనంతపురం నగరంలో నిర్వహించబోతున్న సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోత్సవ సభ టిడిపి పార్టీ నిర్వహించనుంది. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా జరుగుతుండగా రాష్ట్ర, జిల్లా నాయకులు వీటిని పరిశీలించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నాయకులంతా ఈ సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించి.. నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, సురేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంటూరు మేయర్, టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు మాట్లాడుతూ రెండేళ్లలో తొలిసారి రాష్ట్రస్థాయి కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరుగుతోందన్నారు. 10వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా ఎమ్మెల్యేలంతా వస్తారన్నారు. ఈ సభను పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తామని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. నిన్నటి వరకు సూపర్ సిక్స్ పథకాలపై వైసీపీ దుష్ప్రచారం చేసిందని.. ఇప్పుడు హామీల అమలు తర్వాత కొత్త విష ప్రచారాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత అంటూ ప్రచారం మొదలు పెట్టారని.. ఎక్కడా యూరియా కొరత అనేది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారో దేశమంతా ఎక్కడా యూరియా కొరత అనేది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారో దేశమంతా చూస్తోందన్నారు. ఈ సభ ద్వారా తాము ఏం చేశామన్నది దేశం మొత్తం తెలిసేలా చెప్తామన్నారు. రాయలసీమ వాసుల కోరిక మేరకు అనంతపురం జిల్లాలో సభ నిర్వహిస్తున్నట్లు అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. ఇక్కడ 14 స్థానాలు టీడీపీ గెలిచిందని.. పార్టీ ఎప్పుడు ఏ కార్యక్రమం చేపట్టిన దిగ్విజయంగా పూర్తి చేస్తారన్నారు. అందుకే ఈ ప్రాంతంలో ద్వారానే సూపర్ సిక్స్ పథకాలు ఏ విధంగా సూపర్ హిట్ అయ్యాయన్నది వివరిస్తామన్నారు. మరోవైపు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ సభ విజయవంతం చేయడం మా బాధ్యత అని అన్నారు. అలాగే ప్రజలకు కూడా పెద్ద ఎత్తున తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి అన్ని ప్రాంతాలకు నిరుస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో త్వరలో రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ తరపున నిధులు పెద్ద ఎత్తున వస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ.. ప్రజలకు ఒక సందేశం ఇవ్వడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సురేంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు ఫిరోజ్ అహ్మద్, మోహన్ కుమార్, సంగా తేజస్విని, వడ్డే భవాని, నెట్టెం బాలకృష్ణ, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల పట్ల ఉన్నత స్థాయి అధికారులు బాధ్యత రహితంగా వ్యవహరించడం సరికాదు

## సిపిఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్



రంపచోడవరం సెప్టెంబర్ 4(ఎల్లో సింగం ప్రతినిధి):

రంపచోడవరం డివిజన్ పరిధిలో గల ఆశ్రమం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ఉన్నత స్థాయి విద్యా అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తు కుమార్ అన్నారు స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలు ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులను డివిజన్ కమిటీ నాయకులు పరామర్శించారు ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ పరిధిలో గత సంవత్సరం కాలం నుండి పలు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మరణాలు సంభవించడం జరిగిన వని అనారోగ్యానికి గురైనవిద్యార్థులకు వైద్యం అందించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆశ్రమ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి అనేక సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయి అన్నారు పూర్తిస్థాయిలో ఒక్క ఆశ్రమ పాఠశాలలో కూడా ఉద్యోగులు లేరు కొన్ని ఆశ్రమ పాఠశాలను గాలికి వదిలేసారని విద్యార్థులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఈ విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వారి దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవు ఎక్కడైనా సమస్య వస్తే దాన్ని పరిష్కరించకుండా తూతూ మంత్రంగా సస్పెండ్లు చేస్తున్నారు అని అన్నారు రాజవొమ్మంగి అడ్డతీగల వైరామవరం గంగవరం మండలాలకు ఒక అరాచక వ్యక్తిని ఎ టి డబ్ల్యూ ఓ గా నియమించారు అతను గతంలో వార్డెన్ గా పనిచేసిన కాలంలో అనేక ఆరోపణలు ఎదుర్కొన్నాడు ప్రస్తుతం పని చేస్తున్న కాలంలో పనసల పాలెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై దాడి చేయడం కూడా జరిగినదని ఆ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లిన చర్యలు లేవు అని కుమార్ అన్నారు తల్లిదండ్రులు ఏ భరోసాతో తమ పిల్లల్ని చదివించాల లని ప్రశ్నించారు జరిగిన ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ప్రతి ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం నియమించాలని ఖాళీగా ఉన్న కుక్కు కమిటీ వాచ్మెన్లు పోస్టులను భర్తీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు గోము దుర్గ పార్టీ నాయకులు దినేష్ రెడ్డి వెంకట్రావు పాల్గొన్నారు

## ఇందిరమ్మకాలనీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పట్టణంలో ఉన్న ఇందిరమ్మకాలనీ లో జవహర్ పురపాలక పాఠశాలలో కాలనీ పెద్దలు ఉపాధ్యాయ దినోత్సవ వేడుక లను నిర్వహించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పులమాల వేసి అతని సేవలను కొని యాడారు. ఈసందర్భంగా కాలనీకి పాఠశాల రావడంలో ప్రధాన భూమిక పోషించిన రిటైర్డ్ ఉపాధ్యాయిని కె.విజ య గౌరిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ప్రారంభించి 10 సంవత్సరాలు అయిన సందర్భంగా మరియు ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మా నించడం పట్ల కాలనీ వాసులకు కృతజ్ఞ తలు తెలిపారు. కాలనీలో ఎక్కువ మం ది విద్యార్థులు ఉన్నందున పాఠశాలకు అదనపు తరగతి గదులు, పాఠశాల ఉన్నతీకరణకు కృషి చెయ్యాలని కాలనీ వాసులను కోరారు. అనంతరం ఆమె విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. దీనికి తమవంతు స హకారం అందజేస్తామన్నారు. ఈకార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు సింహా చలం ,రాజేశ్వరి,వరలక్ష్మి ,అప్పలరాజు ,సీతారాం పాఠశాల వైస్ చైర్మన్ నాని, కాలనీ పెద్దలు జగదీష్ , చంద్ర , రామ్ మోహన్ , గంగరాజు ,సి.హెచ్ గౌరీ తది తరులు పాల్గొన్నారు..

## టీచర్లకు సత్కారం !




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని బొబ్బిలి ఉప ఖజానా కార్యాల యంలో బొబ్బిలి, రామభద్రపురం కు చెందిన మినిమం టైమ్ స్కేల్ టీచర్స్ ను గురువారం ఘనంగా సత్కరించారు. ఉప ఖజానా అధికారి పీవీ పద్మనాభం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ముఖ్య,గౌరవ అతిథిలుగా బ్రహ్మ కుమారిస్ బీకే రాజేశ్వరి,రోటరీ క్లబ్ జి ల్లా అధ్యక్షుడు జె సి రాజు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఉపాధ్యాయులు సమాజానికి ది క్సూచి వంటి వారని, వారి మహెూన్నత కృషిని ద్వారా విద్యార్థులు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దబడుతున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ గురువుల కు రుణపడి ఉండాలని అన్నారు. మిని మం టైం స్కేల్ టీచర్స్ కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఉప ఖజానా అధికారి పద్మనాభం తెలి యజేశారు.సన్మాన కార్యక్రమం అనం తరం ఆహుతులకు వాల్యూ ఎడ్యుకేష న్ మరియు ధ్యానం గూర్చి బ్రహ్మకు మారిస్ లు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు..

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ముఖ్యమంత్రి సహాయ నిధి పేద రోగులకు ఎంతో మేలుచేస్తుందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆళ్లగడ్డకు చెందిన ముక్కమల్ల తులశమ్మ అను భాధితురాలికి రూ. 30625 వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు సహకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి భాధితురాలి కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

# పారదర్శకంగా యూరియా సరఫరా, పంపిణీ చేస్తున్నాం

**- గత ప్రభుత్వంలో కన్నా ఎక్కువ యూరియా మార్క్ ఫెడ్ ద్వారాపంపిణీ చేశాం**

**- కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవం**

**- ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ**

**- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి, ఎల్లో సింగం

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అవసరమైనంత యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత తలెత్తకుండా తగినన్ని నిల్వలు సిద్ధం చేశామని, ఏవైనా అవకతవకలు లేకుండా రైతులకు నేరుగా యూరియా చేరేలా కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని, యూరియా సరఫరాలో అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేస్తూ, ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా సమృద్ధిగా లభ్యమవుతుందని, తప్పుడు కథనాలు, మాటలు నమ్మొద్దని సూచించారు. యూరియా సరఫరాలో గత వైసిపి ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని అన్నారు. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసి గ్రామీణ రైతాంగానికి అందుబాటులో ఉంచిన విషయం గుర్తించాలని తెలిపారు. గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ : ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచామని, మార్కె ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఎస్) 20% ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది దక్కుతుందన్నారు. 2021- 22 నుండి 2023 - 24 వరకు గత వైసిపి మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్సరం(2025- 26)లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసామని అన్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31% శాతం గతం కంటే ఎక్కువ అని తెలిపారు. ఏ ఒక్క రైతుకు యూరియా అందని పరిస్థితి రాకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షఅని, రైతు శ్రేయస్సు కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. విజిలెన్స్ రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనిఖీల ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా లభిస్తుందని, ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని స్పష్టం చేశారు. ఎటువంటి రాద్ధాంతం చేయకుండా క్రమశిక్షణతో వరుసగా లైన్ లో సాగుతూ ఎరువులను తీసుకుంటున్న రైతులను మెచ్చుకుంటూ వాడుక భాషలో అందరికి అర్థమయ్యే విధంగా బఫె మాదిరిగా అన్న పదానికి వక్రభాష్యం పలకటం వైసీపీ వారి చౌక బారుతనానికి నిదర్శనని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపించి ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. ఇప్పటివరకు గత ఏడాది కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియోగించిందన్నారు. రాష్ట్రంలో యూరియా సరఫరా, పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని, ఎక్కడ నిరసనలు లేవని ,వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని ఈ ప్రభుత్వం అటువంటి అణిచివేత పనులు చేయదని తేల్చిచెప్పారు. నల్లబర్లీ పొగాకు ,కోకో ,తోతాపురి మామిడి ,ఉల్లి ధరల విషయాలలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్ రెడ్డి గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ**

అన్నదాత సుఖీభవ- పీయం కిసాన్ పథకం ద్వారా అర్హత గల ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000/- ఆర్థిక సహాయం అందచేసేందుకు తొలి విడతగా ఇప్పటికే 7 వేల రూపాయలను రైతులకు జమ చేసామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత కలిగి ఉండి కూడా ఈ పథకం లబ్ది పొందని రైతుల కోసం ఆగష్టు 3 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అన్నదాత సుఖీభవ పోర్టల్ లోని గ్రీవెన్స్ మోడ్యూల్ అందుబాటులో ఉంచడం జరిగిందని,




సంబంధిత అగ్రికల్చర్ అసిస్టెంట్ లు రైతుల ఫిర్యాదులు పోర్టల్ లో పరిచారని తెలిపారు. ఈ ఫిర్యాదులన్నింటిని అన్నదాత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం అర్హతా ప్రామాణికాలతో రాష్ట్ర స్థాయిలో ధ్రువీకరణ చేయగా 36,722 మంది అర్హులు గా గుర్తించామని తెలిపారు. అర్హులయ్యుండి e -KYC లేక , రైతుల బ్యాంకు అకౌంట్ కి NPCI ACTIVATION లేని కారణంగా కొంతమంది రైతులకు ఈ పథకం లబ్ది అందలేదని, అలాంటి రైతులలో ప్రస్తుతం e-KYC చేయించుకున్న వారికి అలాగే NPCI ACTIVATION చేయించుకున్న వారికి, ఫిర్యాదుల ధృవీకరణలో అర్హతపొందిన రైతులతో కలిపి మొత్తం 47,161 మందికి సెప్టెంబర్ 4వ తేదీన మొదటి విడత లబ్ది రూ. 5000/- రూపాయల చొప్పున మొత్తం 23.58 కోట్లు విడుదల చేయడం జరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# సాగర్ జలాలతో ఆయకట్టులోని చెరువులను నింపుకోండి

**- నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ "ఆళ్ళ"**

**- బాపులపాడు మేజర్ రెగ్యులేటర్ దగ్గర నీటి విడుదల పరిశీలించిన నీటి సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు**



నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు తెలంగాణ నుంచి వస్తున్న సాగర్ వరద జలాలతో ఆయకట్టులోని త్రాగునీటి చెరువులు నింపుకోవాలని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ఆయకట్టుదారులకు సూచించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం సాగర్ వరద జలాలను 3వ జోన్ కు విడుదల చేసిన నేపథ్యంలో అవి ఈరోజు ఉదయం నూజివీడు మండలం రావిచర్ల దగ్గర ఉన్న బాపులపాడు మేజర్ 0.000 కిలోమీటర్ రెగ్యులేటర్ దగ్గరకు చేరుకున్నాయి. ఈ రెగ్యులేటర్ నుండి దిగువకు విడుదల అవుతున్న సాగర్ జలాలను ఈరోజు ఉదయం నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నీటి సంఘాల అధ్యక్షులు పల్లగాని వెంకట నాగేంద్రరావు, తమ్మిశెట్టి రాంబాబు, నూజివీడు ఎన్.ఎస్.పి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.సీతారావమ్మ, రావిచర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ రావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యామ్ నుండి క్రిందకు విడుదలవుతున్న వరద జలాలను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం 3వ జోన్ కు 1500 క్యూసెక్కులు నీటిని విడుదల చేసిందని, అవి 300 కిలోమీటర్లు ప్రయాణించి మన ప్రాంతానికి చేరుకున్నాయని వీటితో నూజివీడు మేజర్ లోని కొన్ని చెరువులు మాత్రమే నింపడం జరిగిందని ఇంకా బాపులపాడు మేజర్, నూజివీడు ఎక్స్టెన్షన్ మేజర్, కేసరపల్లి మైనర్ క్రింద చివరి ఆయకట్టులోని త్రాగునీటి చెరువులను నింపవలసి ఉందని బాపులపాడు మేజర్ కు 60 క్యూసెక్కులు మాత్రమే ప్రస్తుతం వస్తుందని ఎగువ ప్రాంతం సమన్వయం చేసుకొని ఈ డిశ్చార్జ్ ని పెంచడానికి కృషి చేస్తున్నామని దీనికి ఎగువన నూజివీడు బ్రాంచ్ కాలువ మరియు నూజివీడు మేజర్ ప్రాంతంలో ఉన్న సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు నీటి వృధాను అరికట్టి దిగువ ప్రాంతానికి సాగర్ జలాలు చేరుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అంతర్గత రోడ్లను BT రోడ్లుగా వేయుటకు శంకుస్థాపన





విజయవాడ ఎల్లో సింగం

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57వ డివిజన్ NTR నగర్ (న్యూ రాజరాజేశ్వరీ పేట)నందు పురుగుల ఆంజనేయస్వామి గుడి రోడ్డు మరియు అంతర్గత రోడ్లను BT రోడ్లుగా వేయుటకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించటం జరిగింది . ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు గారి అధ్యక్షత నిర్వహించిన ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారు విచ్చేసి కొబ్బరికాయ కొట్టి ,శిలాఫలకం ఆవిష్కరించి ముఖ్య అతిథులుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారు విచ్చేసి కొబ్బరికాయ కొట్టి ,శిలాఫలకం ఆవిష్కరించి ,స్థానిక సమస్యలపై చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది EE,AEE,DEE డివిజన్ నాయకులు కబీర్, NSR, అప్పల నాయుడు, తిరుపతి, ఇమ్మనుయేల్, రాజు, వేణు, పాండు, సురేష్,శృతి,రాణి,లీల,ఈశ్వరి,సరోజినీ,సాయి, రేణుక, వరలక్ష్మీ ,ఉపేంద్ర మరియు మున్సిపల్ సిబ్బంది, టిడిపి కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# "రేషన్ కార్డులు (స్మార్ట్ డిజిటల్ కార్డులు) " లను లబ్దిదారులకు పంపిణీ



కైకలూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు - ఉపముఖ్యమంత్రి వర్యులుకొణిదెల పవన్ కళ్యాణ్ - విద్యా,ఐ.టి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ -మాజీ మంత్రి వర్యులు - నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు శ్రీ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో "రేషన్ కార్డులు (స్మార్ట్ డిజిటల్ కార్డులు) " లను లబ్దిదారులకు పంపిణీ చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అడవి కృష్ణ,బి.కె.యమ్ నాని,రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూలరామచంద్రరావు, (రాజీ) తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మైనారిటీ నాయకులు యమ్.డిఉస్మాన్, బంకపల్లి భాస్కరరావు,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రాసూల్ ఖాన్, బిజేపి నాయకులు గరికిపాటి రాంబాబు,భాషా, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు అబ్దుల్ బాబా రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తన పాలనలో రైతులకు చేసిన మోసం ఆకాశమంత..

## చేసిన సాయం గుప్పెడంత – ప్రత్తిపాటి

**- రైతు భరోసా కేంద్రాలను రైతు బాధిత కేంద్రాలుగా మార్చిన ఘనుడు జగన్**

**- కట్ట యూరియా కోసం రైతులు ఆర్బీకేల వద్ద పడిగాపులు పడేలా చేశాడు**

**- గత ఎన్నికల్లో వైనాట్ 175 అన్న జగన్.. 2029 ఎన్నికల్లో వైనాట్ 11 అనడం ఖాయం : ప్రత్తిపాటి**

" తన పాలనలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో రెండోస్థానంలో నిలిపిన ఘనుడు.... నేడు కూటమిప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని చెబుతుంటే నేలతల్లి సిగ్గుతో తలదించుకుంటోంది. రైతుభరోసా కేంద్రాలను రైతు బాధిత కేంద్రాలుగా మార్చి.. చిన్నచిన్న అవసరాలకు కూడా రైతుల్ని యాచించే స్థితికి తీసుకొచ్చిన రైతు ద్రోహి జగన్. న్యాయంగా రైతులకు దక్కాల్సిన విత్తనాలు.. ఎరువులు..యంత్రపరికరాలు.. టార్పాలిన్లను కూడా వైసీపీనేతలు దారిమళ్లించి సొమ్ముచేసుకుంటున్నా జగన్ ఏనాడు నోరెత్తలేదు. ధరల స్థిరీకరణ నిధి పేరుతో రైతుల్ని వంచించింది జగన్ కాదా? రీసర్వే పేరుతో రైతులకు భూ సమస్యలు తీసుకొచ్చింది జగన్ కాదా? వైసీపీప్రభుత్వం సకాలంలో రైతులకు ఎరువులు అందించిందన్న జగన్ మాటలు పచ్చి అబద్ధాలు. ఆనాడు కట్టయూరియా కోసం రైతులు వైసీపీనేతల్ని బతిమాలుకుంటూ, ఆర్బీకేల వద్ద పడిగాపులు పడ్డారు. రైతుల్ని కూడా కుల..మతప్రాంతాల ప్రాతిపదికన విభజించిన కుహాన రాజకీయనాయకుడు జగన్. ధాన్యం కొనుగోళ్లలో రైతుల్ని మోసగించి, ఆఖరికి వారికి చెల్లించాల్సిన డబ్బులు బకాయి పెడితే, కూటమిప్రభుత్వం వచ్చాక రూ.1674కోట్లు రైతులకు జమచేసింది వాస్తవం కాదా? కరువు మండలాల ప్రకటనలో కేంద్రాన్ని తప్పుదోవ పట్టించి రైతుల్ని కూటమిప్రభుత్వం వచ్చాక రూ.1674కోట్లు రైతులకు జమచేసింది వాస్తవం కాదా? కరువు మండలాల ప్రకటనలో కేంద్రాన్ని తప్పుదోవ పట్టించి రైతుల్ని మోసం చేసిన ఘనత వైసీపప్రభుత్వానిదే. పంటనష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వాలు అందించే ఫసల్ బీమా (పంటలబీమా) సొమ్మును జగన్ ప్రభుత్వం మూడేళ్లపాటు చెల్లించలేదని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా పార్లమెంట్ లో చెప్పింది నిజం కాదా? జగన్ రైతులకు చేసిన మోసం ఆకాశమంత.. ఐదేళ్లల్లో వారికి చేసిన సాయం మాత్రం గుప్పెడంత.



**2029 ఎన్నికల్లో జగన్ కొత్త నినాదం వైనాట్ 11..**

జగన్ నరనరాన విద్వేషం... అణువణువూ అహంకారమే. అందుకే కూటమిప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నాడు. నిత్యం తన అవినీతిమీడియాలో, పేటీఎమ్ బృందంతో ప్రజాప్రభుత్వంపై విషం చిమ్మకపోతే జగన్ కు మంచినీళ్లు కూడా మింగుడుపడవు. తన హయాంలో సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్.. నేడు ఏ ముఖం పెట్టుకొని చంద్రబాబు కష్టంతో పులివెందులకు చేరిన కృష్ణా జలాలకు హారతులిచ్చాడో తన నియోజకవర్గప్రజలకు సమాధానం చెప్పాలి. గతఎన్నికల్లో వైనాట్ 175 అన్న జగన్.. ఇప్పటికీ తన పద్ధతి.. విధానాలు మార్చుకోకుంటే 2029 ఎన్నికల్లో వైనాట్ 11 అనే కొత్తనినాదం ఎత్తుకోవడం ఖాయం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

---

## ఈ - పంట నమోదు కార్యక్రమంను సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




తిరుపతి, ఎల్లో సింగం న్యూస్

ఈ-పంట నమోదు కార్యక్రమంను సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవి కుమార్ తో కలిసి డివిజన్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్ర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ - పంట నమోదు కార్యక్రమం పైసమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ - 2025 సీజన్ కు గాను ఈ-పంట నమోదు కార్యక్రమం జూలై 15 వ తేదీ నుంచి ప్రారంభం అయిందన్నారు. ఈ సీజన్ లో పంట వేసిన, పంట వేయని అన్ని భూములను ఈ పంట యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. 13.48 లక్షల సర్వే నంబర్ లో ఉండే పంట వేసిన, వేయని భూములను సెప్టెంబర్ 30 లోపు రైతు సేవా కేంద్రాల్లో పని చేసే అధికారులు ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,72,000 సర్వే నెంబర్ లోనీ భూములను సర్వే చేసి పంట నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలోని అధికారులు తమ పరిధిలోని రైతుల భూముల వివరాలను తప్పకుండా నమోదు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ- పంట నమోదు కార్యక్రమం ను సీరియస్ గా తీసుకొని సెప్టెంబర్ 30 లోపు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలోచాలా గ్రామాలు ఈ- పంట నమోదు లో వెనుకబడి ఉన్నాయని శ్రద్ధ చూపాలన్నారు. డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ -పంట నమోదు కార్యక్రమంను వేగవంతం అయ్యేలా చూడాలన్నారు.

---

## ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ కమిటీ





నరసరావుపేటఎల్లో సింగం న్యూస్

పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి పల్నాడు జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండప నిర్వాహకుల అభినందన సభ కార్యక్రమంలో పూజ్య శ్రీశ్రీశ్రీ శివస్వామి వారితో పల్నాడు జిల్లా కమిటీఈ నరసరావుపేట నియోజకవర్గంలో దాదాపు 400 వినాయకుడు మండపాలు ఏర్పాటు చేశారు వినాయకుడు మండపాలు ఏర్పాటు చేసిన వాళ్ళకి సన్మానం చేశారు ఈ కార్యక్రమం సింధు స్కూల్ రామకృష్ణ మాస్టర్, శాఖమూరి.బాచి బాబు, కాకుమాన్.మంగపతి రెడ్డి, బత్తుల.మురళి, కొండ కావూరి ఉమామహేశ్వరరా శర్మ, కొత్త. సీతారామాంజనేయులు, జనాభట్ల. ఆదిత్య, బత్తుల. వెంకటేష్ చేగు. వెంకటేశ్వరరావు, కొర్లకుంట.శ్రీనివాస్ రెడ్డి,మోటుపత్తుల.నిశాంత్, బొచ్చు.మురళీకృష్ణ, చలంచర్ల.కళ్యాణ్,వాడల.భాస్కర్, వీరశెట్టి.శ్యాంకుమార్, డేగ.చంద్ర కిరణ్,

---

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర పథాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా మరో బలమైన అడుగు!




విజయనగరం నియోజకవర్గం
ఎల్లో సింగం న్యూస్

ఈ రోజు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మునిసిపల్ పార్కింగ్ డిపో నందు నిర్వహించిన కార్యక్రమంలో, పట్టణ పారిశుద్ధ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి నూతనంగా కొనుగోలు చేసిన JCB - 1, Compactors - 2, Tractors – 8 వాహనాలను ప్రారంభించిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న మార్గ దర్శకత్వంతో రాష్ట్రాన్ని పరిశుభ్రత వైపు నడిపించే విశిష్ట లక్ష్యంతో విజయనగరం పట్టణం పరిశు భ్రతలో కొత్తదనం సంతరించుకుంటోందని అన్నారు. నడిపించే విశిష్ట లక్ష్యంతో విజయనగరం పట్టణం పరిశుభ్రతలో కొత్తదనం సంతరించుకుంటోందని అన్నారు. ఈ చర్యల ద్వారా పరిశుభ్రతలో విజయం సాధించి, విజయనగరం పట్టణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దే దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు.



---

## గురువులను గౌరవించాలి !



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ జీవిత విలువులు నేర్పే ఉపాధ్యాయు లను సమాజం ఎప్పుడు గౌరవించాలని నాయుడువలస పాఠశాల ఇంగ్లీష్ బో ధన పాఠశాల సహాయకులు జె సి రాజు అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సం దర్భంగా గురువారం హెచ్ ఎం వేణు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయు లను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా ఉపాధ్యా యులు వేణు, జె సి రాజు,కృష్ణంనాయు డు, జగదీశ్వరి, రాజమ్మ,వెంకటరమణ లను పట్టు కండువాలు,దుస్సాలువాల తో సత్కరించారు.మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవల ను విద్యార్థులకు వివరించారు.ఈ కార్య క్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు...

# గణనాథుడే పలికించారు

## వినాయకుడి దీవెనలు మా ప్రజలందరిపై ఉండాలనీ ప్రార్థన

**- గణేష్ నిమజ్జనంకు కర్నూలు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పిల పర్యవేక్షణ బాగుంది**

**- రూ. 6.01000 లక్షలకు ఐదవ సారీ కూడా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికే శ్రీరాంభోట్ల దేవాలయ గణనాధుని లడ్డు**

గణనాథుడే పలికించారు, ఐదవ ఏటా కూడా తనకే శ్రీగోకర్ణ రాంభోట్ల దేవాలయ శ్రీ గణనాధుని లడ్డు వేలం పాట ద్వారా దక్కడం అదృష్టం, సంతోషంగా ఉందని, ఆ గణనాధుని దీవెనలు మాతో పాటు మా ప్రజలందరిపై ఉండాలనీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని తుంగభద్ర నది ఒడ్డున కుమ్మరి వీధిలో వెలసిన అతిపురాతన శ్రీగోకర్ణ రాంభోట్ల దేవాలయంలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహంకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేసి గణేష్ లడ్డు వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలంలో ప్రముఖులు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, సినీ నిర్మాత సంజీవరెడ్డితో పాటు అనేక మంది పట్టణ ప్రముఖులు, ప్రముఖులు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, సినీ నిర్మాత సంజీవరెడ్డితో పాటు అనేక మంది పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు పోటీ పడగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చివరికి రూ.6,01,000లకు లడ్డూని దక్కించుకున్నారు. వరుసగా ఐదోసారి శ్రీరాంభోట్ల పురాతన ఆలయంలోని గణనాథుడి లడ్డూను కైవసం చేసుకోవడం విశేషం. దేవుని ఆశీస్సులు, ప్రజల దీవెనలతో ఐదవ సారి వేలం పాట ద్వారా గణనాధుని లడ్డు తనకు అందిందన్నారు. కర్నూలు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి, అన్ని శాఖల అధికారుల సమన్వయముతో కర్నూలు ప్రజల సహకారంతో వినాయక నిమజ్జనం వేడుకగా, పండుగ వాతావరణంలో జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.



## ఢిల్లీ నుండి వచ్చిన నోటీసుల కోసమే నా ఈ గ్రామ సభ

### అనుమానాలు వ్యక్తం చేస్తున్న నిర్వాసితులు

శృంగవరపుకోట, ఎల్లో సింగం

స్థానిక బొడ్డవర లో స్థానిక సంస్థల %మీాజ% ఇందుకూరి రఘు రాజు వీడియో సందేశం ఇచ్చారు.జిందాల్ కంపెనీ వలన మోసపోయిన రైతులు 75 రోజులు గా నిరసన తెలియజేస్తున్నారు అని అన్నారు. రైతులు కలెక్టర్ , తహసీల్దార్ వారికి ,ప్రజా ప్రతినిధులకు మరియు అన్ని రాజకీయ పార్టీలకు మరియు అమరావతి లో %ాజ% కమిషన్ , %ాు% కమిషన్ లు వారికి ఫిర్యాదులు సమర్పించారు అని అన్నారు. మరి తాను కూడా రైతులకు అండగా ఢిల్లీ లో హ్యూమన్ రైట్స్ కమిషన్ ,జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ , జాతీయ గిరిజన కులాల కమిషన్ వారిని కలిసి రైతుల తరపున ఫిర్యాదులు అందించాము అని అన్నారు. ఈ చర్యలు అన్నిటికి ప్రతిఫలంగా ఎట్టకేలకు జిల్లా యంత్రాంగం స్పందించి నిన్న డిప్యూటీ కలెక్టర్ ,కే.ఆర్.సి.సి వారి ఆధ్వర్యం లో గ్రామ సభ నిర్వహించారు అని భావిస్తున్నాం అని తెలిపారు. ఇన్ని రోజులగా రైతులకి ఇచ్చిన హామీలు అన్ని నేరవేర్చేసాం అన్న కంపెనీ మాటలు విని కలక్టర్ 15 మందికి మాత్రమే ఇంకా నష్ట పరిహారం అందలేదు అనడం నిన్నటి తో అవాస్తవం అని తేలింది అన్నారు. కంపెనీ మాటలు విని 15 మంది మాత్రమే ఉన్నారు అని కలక్టర్ అన్నారు, మరి నిన్న 198 మంది ధరఖాస్తులతో హాజరు అవ్వడం తో వాస్తవ పరిస్థితులు బయటపడ్డాయి అని అన్నారు. మాకు భూమికి డబ్బులు రాలేదు,షేర్ డబ్బులు రాలేదు, ఉద్యోగాలు రాలేదు,జీతం డబ్బులు రాలేదు ఇలా రక రకాల కారణాల తో రైతులు దరఖాస్తులు ఇచ్చారు అని అన్నారు.బందవలస నుండి సుమారు 40 మంది ప్రజలు హాజరు అయి తాటిపూడి నిర్వాసితులము అయిన తమకు ఇల్లు లు ఇచ్చారు అని , ఆ ఇల్లులు శిధిలావస్థ కు చేరడం తో, బందవలస లో నీటి సదుపాయం ఉండటం తో అక్కడ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయడంతో , అక్కడ వారికి ఉన్న 2 -3 సెంట్ల లో గల చెట్ల ఫలసాయం తో జీవనం కొనసాగిస్తున్న వారి ఇల్లులు , వారికి ఉన్న స్థలాలు కూడా జిందాల్ లో అక్రమంగా కలిసాయి అంటూ ఫిర్యాదు లు అందజేశారు అని తెలిపారు.దెప్పూరు గ్రామము లో కూడా సుమారు 13 మంది తమ ఇళ్ళు పొలాలు జిందాల్ లో కలిసాయి అంటూ ఫిర్యాదులు సమర్పించారు అని తెలిపారు. ఇలా మొత్తం గా 198 ఫిర్యాదులు అందాయి అన్నారు ఇందులో సుమారు 170 మంది పైన రైతులు మేము ఇచ్చిన తీర్మానాలు అమలు కాకపోవడం తో మా భూములు మాకు తిరిగి ఇవ్వమని దరఖాస్తులు ఇచ్చినట్లు తెలిపారు.అక్కడకి అక్కడే సమస్యలు



పరిష్కారం చేస్తామని కలెక్టర్ చెప్పినట్లు ఎం జరగలేదు అని అన్నారు. కంపెని వారు భములకి డబ్బులు ఇచ్చాము , వన్ టైం సెటిల్మెంట్ గా ఉద్యోగాలకి డబ్బులు ఇచ్చాము , షేర్ ల కి డబ్బులు ఇచ్చాము అని అంటున్నారు. ఇందులో షేర్ లకి డబ్బులు ఇచ్చాం అనడం పూర్తి గా అవాస్తవం అని అన్నారు. భూములు కి , ఉద్యోగాలకి డబ్బులు కలెక్టర్ ద్వార అందాయి మరి షేర్ ల కి కలక్టర్ ద్వార రావాల్సిన డబ్బులు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.భూమి అనుభవదారులకి కనీస వేతనాలు ఇవ్వకుండా 18 సంవత్సరాల తర్వాత ఉద్యోగం డబ్బులు ఇప్పుడు వేసారు అని , తమకి 18 సంవత్సరాల కి కనీస వేతనాలు ఇవ్వకుండా మోసం చేసారు అని దరఖాస్తులు అందాయి అని తెలిపారు.నిన్న జరిగిన పరిణామాలు చూస్తుంటే , ఈ గ్రామ సభ ఢిల్లీ నుండి వచ్చిన నోటిసుల కి స్పందన గా జరిగింది అన్న అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. %జీాఔ% అల్యూమినియం కోసం అని భూములు తీసుకుని కంపెనీ పెట్టకుండా ఈ రోజు ప్రజలకి తెలియకుండా %మీావీజు% పార్క్ లు పెట్టడం మీద రైతులు నాయస్థానం ను సంప్రదించారు అని , దానికి సంబంధించి కోర్టు రైతుల కు అనుకూలంగా తీర్పు ఇచ్చి రైతులకి న్యాయం చేస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు. నిన్న జరిగిన గ్రామ సభ లో రోజంతా ఈ గిరిజన హరిజన పేద రైతుల దగ్గర నుండి వచ్చిన వినతులు స్వీకరించి చాలా ఓపికగా విని, మీకు అన్యాయం జరిగితే, కలెక్టర్ గారి దృష్టి లో పెడతాము అని చెప్పడం చాలా సంతోషం ఇచ్చింది అన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి, తహసీల్దార్ వారికి మరియు సిబ్బంది కి పేద ,హరిజన గిరిజన ప్రజల సమస్యలు ఓపికగా విన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అభినందించారు.

## పరిశ్రమల స్థాపనకు సుళువుగా అనుమతులు

**- ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ లో ముందుండాలి**

**- సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్**





విజయనగరం,ఎల్లో సింగం

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు దరఖాస్తులు చేసిన వారికి సుళువు గా అనుమతులను ఇవ్వాలని , దరఖాస్తుల పరిశీలన ఉదారంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా గత ఏడాది 2257 దరఖాస్తులకు అనుమతులు ఇవ్వడం జరిగిందని , ప్రతి నెల జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ లో సమీక్షించడం జరుగుతోందని, రాష్ట్రం లో జిల్లా ఉత్తమ స్థానం లోనే ఉందని తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ పై జేసి ఆధ్వర్యం లో వర్క్ షాప్ జరిగింది. ఈ.ఓ.డిబి పై కేంద్ర ప్రభుత్వం సర్వే చేస్తుందని, దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరికి ఐ.వి.ఆర్.ఎస్ ఫోన్ కాల్స్ వస్తాయని, వారు అన్ని శాఖల నుండి అందిన సహకారం పై వారి అభిప్రాయాన్ని పోజిటివ్ గా చెప్పాలని జే సి కోరారు. ఫిబ్రవరి 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఫోన్ ద్వారా అభిప్రాయాన్ని సేకరించడం జరుగుతుందని, వీరికి అనుమతులన్నీ ఆన్లైన్ లోనే ఇవ్వడం జరిగిందని, జిల్లాలో పరిశ్రమల అనుమతులకు లైన్ డిపార్టుమెంట్ల సహకారం అందుతోందని, దరఖాస్తులు గడువు లోగానే పరిష్కారం అవుతున్నాయని , అనుమతులలో ఎస్.ఓ.పి పాటిస్తున్నారని, ఈ విషయాన్నే సర్వే లో తెలియజేయాలని, జే సి తెలిపారు. ఈ ఓ డి బి లో ర్యాంక్ వస్తే ప్రభుత్వం నుండి పరిశ్రమల స్థాపనకు ఎక్కువ సహకారం అందిస్తారని అన్నారు. లైన్ డిపార్టుమెంట్ల అధికారులు కూడా ఇందుకు సంబంధించిన ఐ.ఈ.సి మెటీరియల్ ను దరఖాస్తుదారులకు అందజేసి ప్రశ్నావళి పై అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ సమావేశం లో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కరుణాకర్, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సరిత , కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ ప్రసాద రావు , జిల్లా ఫైర్ అధికారి , ఇతర లైన్ డిపార్టుమెంటు అధికారులు , పరిశ్రమల స్థాపనకు దరఖాస్తులు చేసిన దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయక స్వామి పుష్ప పలికి సేవ

### ఊరేగింపు ఘనంగా నిర్వహించారు

తిరుపతి సెప్టెంబర్ 4 ((ఎల్లో సింగం)

తిరుపతి జీవకోన లో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం పుష్ప పలికి సేవ వినాయక స్వామి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సోంపల్లి తులసి ఆధ్వర్యంలో నిర్వహించారు జీవకోన లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు 38వ వార్డు కార్పొరేటర్ అనిత , శ్రీరాములు ,వార్డు అధ్యక్షులు, తిరుమల నాయుడు, వార్డు కార్యవర్గ సభ్యులు, సోంపల్లి తులసి ,లత ,మిధున్, ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు నిర్వహించారు



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in